# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 349 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 26 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ, జులై 25 (నమస్తే ఉదయం)**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు.

# ముందే కుల గణన చేయకపోవడం నా తప్పు



## ఆర్ఎస్ఎస్ కుట్ర వల్లే ఓబీసీలు

## చరిత్ర రాయలేకపోతున్నారు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై 25 (నమస్తే ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీని కొన్ని సార్లు కలిశానని, ఆయనలో అంతగా విషయం లేదని అంతా షోనేనని వ్యాఖ్యానించారు. ప్రధానిపై భారీగా హైప్ పెంచింది మీడియానేనని, ఆయనలో పెద్దగా విషయం లేదనే విషయం తనకు అప్పుడే అర్థమైందన్నారు. “ఇంతకుముందు ఎప్పుడు నేను ఆయనను కలవలేదు, కానీ ఈ మధ్యలో ఆయనను 2-3 సార్లు కలిశాను. అప్పుడే నాకు అర్థమైంది. ఆయనలో విషయం లేదు. అంతా షో మాత్రమే. మోదీకి చాలా మంది ప్రాముఖ్యం ఇస్తారు. కానీ ఆయన పెద్ద సమస్యే కాదు. మీడియా ఆయనకు ఎక్కువ ప్రచారం ఇచ్చి హైప్ తెచ్చింది.” అని రాహుల్ అన్నారు.

భారతదేశ ఉత్పాదకశక్తికి ప్రతీకలు ఓబీసీలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, ఎవరు రాశారని ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఓబీసీలు అన్నిరంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిల్లీలో జరిగిన ‘భాగీదారీ న్యాయ సమ్మేళన్’లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీకార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారని, అదానీ ఓబీసీనా అని కేంద్రాన్ని నిలదీశారు. మీడియారంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుందని విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రతి ఒక్కరికీ కలలు సాకారం చేసుకొనే హక్కు ఉందని, రైతు కుమారుడు వ్యాపారవేత్త కావొచ్చని పేర్కొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకొనే సామర్థ్యం అందరికీ రావాలన్నారు. తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే కొందరి సమస్యగా చెప్పుకొచ్చారు.దేశంలో దళితుల చరిత్రను అంబేడ్కర్ మాత్రమే అర్థం చేసుకున్నారని రాహుల్ వివరించారు.

సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తెలంగాణలో పకడ్బందీగా కులగణన చేపట్టారని, అభివృద్ధిలో విద్యదే కీలకపాత్ర అన్నారు. ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయన్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రాంతీయ భాషలు ముఖ్యమే, అలాగే ఇంగ్లీషు కూడా కీలకమైన అని రాహుల్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు.



### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# బుద్ధి చెప్పాల్సిందే

**అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్**

**కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు**

**గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు**

**14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు**

**లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కామారెడ్డి, జులై 25 (నమస్తే ఉదయం)**

సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు.

### తెలంగాణ కేబినేట్ భేటీ

# వాయిదా

**28న జరపాలని నిర్ణయం**



**హైదరాబాద్, జులై 25 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.

# బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

**మంత్రి కొండ సురేఖ**

**బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి సరికాదు**



**వరంగల్ జులై 25 (నమస్తే ఉదయం బ్యూరో):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే ఒక బిసి మంత్రిగా బీసీ బిడ్డగా తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిస్తే బీజేపీ దాన్ని ఆపిందని, ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ... ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని,వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

## ఓ హెూటల్ యజమాని నుంచి రూ. 2 లక్షలు లంచంగా తీసుకున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ అరెస్ట్, రిమాండ్

**బుద్వేల్, జూలై25(నమస్తే ఉదయం):** మీ హెూటల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉందంటు రూ. 5లక్షలు డిమాండ్ చేసి అందులో నుంచి రూ. 2 లక్షలను శుక్రవారం హెూటల్ యజమాని నుంచి తీసుకున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ ను హైదరాబాద్ రేంజ్ ఏసీబీ డీ ఎస్ పీ కె శ్రీనివాస్ రెడ్డి బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలను ఏసీబీ డీఎస్పీ కె. శ్రీనివాస్ రెడ్డి మీడియా కు వెల్లడించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఓ హెూటల్ యజమాని ని గత వారం రోజులుగా జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ మీ హెూటల్ నిబందనలకు విరుద్ధంగా ఉ ందంటు బెదిరించ సాగాడు. మీ మీద చర్యలు తీసుకోవద్దంటే రూ. 5లక్షలు. ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దానికి ఆ హెూటల్ యజమాని శుక్రవారం బుద్వేల్ లో గల డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ చాంబర్ కు రూ. 2 లక్షలు తీసుకువచ్చి ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారుల బృందం ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని విచారించారు. మీడియా కు ఇవ్వడానికి తీసుకున్నానని అయన విచారణ లో చెప్పినట్లు ఏసీబీ డీఎస్పీ కె శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దానిపై విచారణ చేస్తున్నామన్నారు. కె రవి కుమార్ ను రిమాండ్ కు తరలించారు.

**ప్రమోషన్ వచ్చినా ..రాజేంద్రనగర్ సర్కిల్ లోనే ఉన్న డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న కె రవి కుమార్ కు ఇటీవల సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి లభించింది. పదోన్నది లభించిన ఆయన వాస్తవానికి బదిలీ కావల్సి ఉంది. ఆయనకున్న పరిచయాలతో రాజేంద్రనగర్ లోనే ఉన్నారు.

**ఎనిమిది నెలలలో ఐదుగురు అధికారులను పట్టుకున్న ఏసీబీ అధికారులు :**

రాజేంద్రనగర్ సర్కిల్ లో ఎనిమిది నెలల కాలంలో ఐదుగురు అధికారులను ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. మొదటగా రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏఈ గా పనిచేస్తున్న బల్వంత్ రెడ్డి, ఆ తర్వాత ఏఈ గా పనిచేసిన వెంకోబా, ఆయన తర్వాత బిల్ కలెక్టర్ గా పనిచేసిన మధు. అతనికి అసిస్టెంట్ గా పనిచేసిన రమేశ్ ను అరెస్ట్ చేశారు. తాజా గా డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ ను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



ఓ హెూటల్ యజమాని నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

**ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ నిమిత్తం**

## 205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**వరంగల్ జూలై 25 (నమస్తే ఉదయం బ్యూరో):**వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని పేర్కొన్నారు.ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఇప్పుడు కేంద్ర విమానయాన శాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గద్వాల ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యల తిష్ఠ

### బస్టాండ్ ఆవరణ గుంతలమయం

### ప్రయాణికులను వేధిస్తున్న తాగునీరు, మూత్రశాలలు

### వసతులు కల్పించాలంటున్న ప్రయాణికులు



బస్టాండ్ ఆవరణలో నిలిచిన నీరు



మురుగునీరు ,చెత్త తో దుర్గంధంగా మారిన బస్టాండ్ ఆవరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 (నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఆర్టీసీ బస్టాండ్ లో సమస్యలు తిష్ఠ వేశాయి. నిత్యం గద్వాల ఆర్టీసి బస్టాండ్ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రాకపోకలు సాగి స్తుంటారు. ప్రయాణికుల రద్దీని బట్టి గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసి బస్టాండ్ ను రూ.6 కోట్లతో నిర్మించి ప్రారంభించారు. బస్టాండ్ నిర్మాణ పనులు ఇంకా అసంపూర్తిగానే మిగిలాయి.వర్షం వచ్చిందంటే చాలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నదులను తలపిస్తోంది.జిల్లా కేంద్రమైన గద్వాల బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారింది. బస్టాండ్ ఆవరణ వర్షపు నీటితో గుంతల మయం కాగా బస్టాండ్ లోకి వచ్చి వెళ్లే బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీటికి తోడు మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్గందపు వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రయాణికులు అటు వైపు వెళ్లడానికి జంకుతున్నారు. ఆర్టీసి బస్టాండ్ లో ప్రయాణికులు మంచినీటి సమస్యతోపాటు చాలీచాలని మూత్రశాలలు, మరుగుదొడ్లతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళల్లో మందుబాబులు మద్యం సేవించి బస్టాండ్‌లో సీసాలు, వాటర్ ప్యాకెట్లు వేసి వెళ్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండులో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

#### గుక్కెడు తాగునీరు కరువే

బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల తాగు నీటి సౌకర్యార్థం అధికారులు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ నిరుపయోగంగా పడింది. త్రాగు నీరు దొరకకా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గత్యంతరం లేక ఆర్టీసీ దుకాణాలలో ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోంది.

#### అసంపూర్తిగానే గద్వాల ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం

ఎన్నికల ముందు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 6 కోట్లతో గద్వాల ఆర్టీసి బస్టాండ్ నిర్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా అసంపూర్తిగా నిర్మించిన గద్వాల ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించి వదిలేశారు. రెండు సంవత్సరాలు కావొస్తున్న నేటికి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో కొంత మేరకు ప్లాట్ ఫార్మ్ లు నిర్మించారు. బస్టాండ్ మరో వైపు ఇప్పటికి నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడిగా ప్రారంభించారే తప్ప పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు.బస్టాండులో నెలకొన్న సమస్యలపై డిపో మేనేజర్ వివరణ కోరగా ఇటీవలే బదిలీపై జిల్లాకు వచ్చానని, డిపో, బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని డీ.ఎం సునీత తెలిపారు.



## నడిగడ్డ ప్రాంతం సీడ్ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(నమస్తే ఉదయం) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ని కలిసి నడిగడ్డ రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లాలో గత 25 సంవత్సరాల నుంచి 25 వేల మంది రైతులు 40 వేల ఎకరాలలో సీడు పత్తి విత్తన ఉత్పత్తి రైతులు పంటలు సాగు చేస్తున్నారని దీనికి సంబంధించి ప్రతి సంవత్సరం ఏదో ఒక విపత్తు వల్ల రైతంగం పెద్ద ఎత్తున పంట నష్టపోయి లక్షల రూపాయలు అప్పుల ఊబిలో కి పోతున్నారని దీని పరిష్కరించడానికి ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటి వరకు కంపెనీ వ్యవసాయం వాణిజ్య పంట అయినందువల్ల అగ్రిమెంట్ ఉండాలి కానీ ఇప్పటివరకు ఏ రైతుతో కంపెనీలు నేరుగా అగ్రిమెంట్ చేసుకోలేదు దానితోపాటు పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు పెట్టుబడి సాయం కింద రుణాలు కూడా వడ్డీతో ఇస్తున్నారు. ఈ సంవత్సరం కంపెనీలు ఆర్గనైజర్లు రైతులకు విత్తనాలు ఇచ్చారు రైతులు పొలంలో నాటి పంట క్రాసింగ్ ప్రారంభించారు ఇప్పుడు కంపెనీలు, ఆర్గనైజర్లు మేము కేవలం ఎకరాకు రెండు కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తాము మిగతా పంటను మీరు తొలగించుకోండి అని చెప్తా ఉన్నారు. ఇది చాలా దుర్మార్గం కాబట్టి రైతులు పండించే పంటను మొత్తము కొని పెట్టుబడి సాయం ఇవ్వాలని శుక్రవారం రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ని కలిసి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన చైర్మన్ గారు తక్షణమే గద్వాల ప్రాంతంలో ఉన్నటువంటి సీడు పత్తి రైతుల సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రైతు సంఘ రాష్ట్ర కమిటీ హామీ ఇవ్వడం జరిగింది. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గద్వాలలో రైతంగం మోసపోవడం మోసగించడం సర్వసాధారణమైందని అయిందని దీనికి కారణమైన కంపెనీలు ఆర్గనైజర్ల పైన సరైన రీతిలో నియంత్ర లేకపోవడం వల్లే ఇలాంటివి పునరుద్ధమవుతున్నాయని తక్షణమే దీనిపైన సమగ్ర విచారణ చేసి రైతుల పండించే పంటకు సంబంధించి మొత్తం కొనే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఇప్పుడు పంటలకు సంబంధించి పెట్టుబడి సాయం ఏదైతే లక్ష రూపాయలు ఉంది ఎకరానికి రైతులకు ఇప్పించాలని ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ గారు రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్ తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామ్ నాయక్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి రైతు సంఘం జిల్లా నాయకులు వివి నరసింహా పాల్గొన్నారు.



## ఈనెల 27వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాక

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 ( నమస్తే ఉదయం)ఈనెల 27వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రానున్నారని గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్రావు పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాల పర్యటనలో భాగంగా మొదటి సారిగా జోగులాంబ గద్వాల జిల్లాకు ఈనెల 27వ తేదీన రానున్నారన్నారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 9:30 ని"లకు డీకే బంగ్లా లో మీడియా సమావేశం లో పాల్గొంటారని అన్నారు..అనంతరం ఎస్ వి ఈవెంట్ 10:00గంటలకు ఏర్పాటుచేసిన మేధావుల సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని, 10:30 ని"లకు బిజెపి కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి,వెంకటేశ్వర రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీనరసింహులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి ,టి.శ్రీనివాసులు,బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.



## మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 (నమస్తే ఉదయం)మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా,రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాల నిర్వహణ, క్యాంటీన్లు,పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ,వారికి ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు అందరూ తమలోని శక్తి,నైపుణ్యాలను, కళలను, సృజనాత్మకతను వెలికి తీసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీతో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరూర్ మండలం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, వ్యవసాయానికి నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు,రోడ్లు, విద్యాభివృద్ధిపై కృషి జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ధరూర్ మండలంలో 632 మహిళా సంఘాల్లో 7000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని,ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,వడ్ల కొనుగోలు, యూనిఫామ్ స్టిచింగ్ వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడ ఈ మండలానికి 800 మంది అరులైన వారికి మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా ధరూర్ మండలానికి 600 పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించబడుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్లు వంటి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని,తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.4.70 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 49.41 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు, నలుగురు మహిళా సభ్యురాలు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెక్కులను, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,మహిళా సంఘాల సభ్యులు,మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు డిపోపై ఎక్సైజ్ అధికారుల దాడులు

### 468 లీటర్ల కల్తీ కల్లు ధ్వంసం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 (నమస్తే ఉదయం)ఎలాంటి అనుమతులు లేని కల్లు డిపోపై మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి 468 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకొని పారబోశారు. మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు గురువారం రాత్రి గద్వాల మండల పరిధిలోని గోనుపాడులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు డిపో పై దాడులు నిర్వహించారు. ఈ దాడులో గుండ్రాతి సాంబశివుడు, లక్నిసాని కిషోర్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తుల మీద కేసు నమోదు చేసి, రెండు ద్విచక్ర వాహనాలు, 640 కల్లు పెట్టెలు, 50కిల్లోల చక్కర మరియ 5కేజీల పేస్ట్ స్వాధీనం చేసుకున్ని, 468 లీటర్ల కల్లును ధ్వంసం చేశారు. ఈ దాడులో ఎన్ఫోర్స్ మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, ఎస్ఐ నాగారాజు పాల్గొన్నారు.



## చెత్త బండి.. నెట్టాలండి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 (నమస్తే ఉదయం)గద్వాల పట్టణంలో నిత్యం చెత్తసేకరించే ట్రాక్టర్ తరచూ మొరాయిస్తోంది. దీన్ని నెట్టలేక పారిశుద్ధ్య కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. రోజుకు ఐదారుసార్లు మొరాయిస్తోండడంతో మహిళా కార్మికులు సైతం నరకం చూస్తున్నారు. గద్వాల మున్సిపల్ అధికారులు స్పందించి ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



## భారత్ మాల రోడ్డుపై బైఠాయించిన రైతులు

గట్టు, జూలై 25(నమస్తే ఉదయం)భారత్ మాల జాతీయ రహదారి కిందా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం గట్టు మండలం గంగిమాన్ దొడ్డి, సల్కాపురం గ్రామాలకు చెందిన రైతులు రోడ్డు పై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భారత్ మాల రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూములకు రెండో విడత పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్పందించిన భారత్‌మాల స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.




## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

### సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలి

### అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు

### షి టీం అవగాహనా కార్యక్రమం లో షీ టీం ఎస్సై తేజస్విని



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 (నమస్తే ఉదయం)జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షీ టీం బృందం 'కొండపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై తేజస్విని మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ భవిష్యత్ లక్ష్యాలను చేరాలని, ఎల్లప్పుడూ చదువు పై దృష్టి పెట్టాలని అన్నారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని షీ టీమ్స్ హెల్ప్ లైన్ నెంబర్: 8712670312, డయల్ 100, WhatsApp ద్వారా ఫిర్యాదుల నమోదు విధానం గురించి వివరించబడ్డాయి. ఈ అవగాహన కార్యక్రమం లో షీటీమ్స్ ఇంచార్జ్ ఎస్ఐ తేజస్విని,స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, షీ టీం బృందం సభ్యులు పాల్గొన్నారు.

## రెండంతస్తుల పైనుంచి పడి ఓ కార్మికుడు మృతి

బుద్వేల్, జూలై25(నమస్తే ఉదయం): నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి వద్ద ఎలివేషన్ పనులు చేస్తు రెండంతస్థుల పై నుంచి పడిన ఓ కార్మికుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం మరణించాడు. వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ నరేందర్ వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్ నుం చి బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చిన సరోజ్ సాగర్ (23) కాటేదాన్ లో ఉంటున్నాడు. అతను ఎలివేషన్ కాంట్రాక్టర్ విగ్నేష్ కుమార్ వద్ద పనులు చేస్తున్నాడు. గురువారం కాటేదాన్ దుర్గా హిల్స్ సమీపం లోని అయ్యప్ప స్వామీ దేవాలయం వద్ద నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇంటిపై పనిచేస్తు రెండం తస్థుల నుంచి క్రింద పడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు శుక్రవారం మరణించాడు. కేసును మైలావుపల్లి పోలీసులు దర్యాప్తు చేసు న్నారు.

# మార్కండేయ నగర్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలి

## మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,జులై25(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ వద్ద ఇన్నర్ రింగ్ రోడ్డులో గతంలో ఉన్న యూటర్న్ పాయింట్లను అలాగే ఉంచడం,ప్రత్యమ్నాయంగా సోలిటరీ స్కూల్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ట్రాఫిక్ ఏసిపి ని కోరారు.రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ,ట్రాఫిక్ సీఐల,ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.బాబుల్ రెడ్డినగర్,మార్కండేయ నగర్,బృందావన కాలనీ,టాటానగర్ ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డులో నిర్వహిస్తున్న ఎత్తైన డివైడర్ నిర్మాణంలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పడిన నాటి నుంచి ఉన్న మార్కండేయనగర్ యూటర్న్,బాబుల్ రెడ్డినగర్ యూటర్న్ పూర్తిగా మూసివేస్తూ నిర్మాణాలు చేస్తున్నారు.ఫలితంగా మేము దాదాపు కిలోమీటర్ ముందుకు వెళ్లి దుర్గా నగర్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది.గతంలో ఈ విషయమే తమరికి స్వయంగా ప్రత్యక్షంగా నిర్మాణస్థలిలో యూటర్న్ తొలగింపు వల్ల కలిగే ఇబ్బందులను వివరించారు.స్వయంగా స్థల పరిశీలన జరిపి పేర్కొన్న మా బస్తీవాసులకు ఎదుర్కొంటున్న యూటర్న్ సమస్యకు పరిష్కరించేందుకు సోలిటరీ స్కూల్ వద్ద యూటర్న్ వదులుతామని బదిలీపై వెళ్లిన ఇన్స్పెక్టర్ చెప్పారు.దీంతో నిర్మాణ కాంట్రాక్టర్ కూడ అక్కడ యూటర్న్ కోసం వదిలి మిగతా డివైడర్ నిర్మాణం పూర్తి చేశారు.కానీ ఇప్పుడు యూటర్న్ కోసం వదిలిన ప్రాంతాన్ని కూడా డివైడర్ నిర్మాణం భాగంగా కాంట్రాక్టర్ పనులు చేస్తుండడం జరుగుతుందన్నారు.కావున మేము ఆ పనులను ఆపుతున్నామన్నారు.తమ బస్తీ వాసుల రాకపోకలకు అనుగుణంగా,రెండు యూటర్న్ మూసివేసిన అంశాన్ని పరిగణంలోకి తీసుకొని సోలిటరీ స్కూల్ వద్ద, బాబుల్ రెడ్డినగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో యూటర్న్ వెంటనే యూటర్న్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వెంటనే అనుకూలంగా ఉండే యూటర్న్ ను పునరుద్ధరిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్ గుప్త, పి.జగన్,కిషోర్,రవి ముదిరాజ్,సోమ సందీప్,అశోక్ కుమార్,సురేష్,రమేష్ రెడ్డి,నాగరాజు, శంకర్,సంట్రింగ్ దినేష్,నవీన్,సన్నీ,లింగం పాల్గొన్నారు.


రోడ్డు క్రాసింగ్ ను మూసివేస్తూ నిర్మాణం చేపడుతున్న దృశ్యం


రోడ్ క్రాసింగ్ ను యధావిధిగా కొనసాగించాలని ఏసీపీకి వినతి పత్రం అందజేస్తున్న బాబుల్ రెడ్డి నగర్ నాయకులు


పార్కు స్థలంలో పార్కింగ్, డబ్బా ఏర్పాటు

# రాజీవ్ గృహకల్ప పార్కు స్థలాన్ని కాపాడాలి

బుద్వేల్, జూలై25(నమస్తే ఉదయం): లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప సముదాయం లో ఉన్న పార్కు స్థలంలో ఉన్న బెంచీలను ద్వంసం చేసి, కార్లను పార్కింగ్ చేస్తు అక్కడ దుకాణాలను ఏర్పాటు చేయడానికి డబ్బా వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు శుక్రవారం రాజీవ్ గృ హకల్ప కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.ప్రవీణ్ కుమార్ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయ 0లో ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని ప్రజలకు ఉపయోగంగా ఉండేటట్లు చూడాలన్నారు.


అత్తాపూర్ కార్పొరేటర్ ఎం సంగీత కు వినతి పత్రం అందచేస్తున్న సీ ఐ టీ యు నాయకులు

# రాంబాగ్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాన్ని యదావిదిగా కొనసాగేటట్లు చూడాలి: సీఐటీయు

బుద్వేల్, జూలై25(నమస్తే ఉదయం): రాంబాగ్ ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాన్ని యదావిదిగా కొనసాగించాలని కోరుతు శుక్రవారం సీఐటీయు నాయకులు అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. రాంబాగ్ ప్రభుత్వ పాఠశాలలో చాలా కాలంగా అంగన్ వాడీ కేంద్రం కొనసాగుతున్నదని సీఐటీయు నాయకులు జె.రుద్రకుమార్ అన్నారు, అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న విజయలక్ష్మీ వికలాంగురాలని, అమె స్థానికంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తు పనిచేస్తున్నారన్నారు. అయితే పాఠశాలలో నుంచి అంగన్ వాడీ కేంద్రాన్ని ఖాళీ చేయమని ఓ ఉపాధ్యాయురాలు వికలాం గురాలైన అంగన్వాడీ టీచర్ ను వేదిస్తున్నారని. ఆమె నుంచి ఆంగన్వాడీ టీచర్ కు రక్షణ కల్పించాలన్నారు. కార్పోరేటర్ ను కలసిన వారిలో సీఐటీయు నాయకులు పీసీకే భాస్కర్, ఎస్.మోహన్. అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు అనిత, షమీమ్బగం, మమత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# ఎంఎల్హెచ్పిల సమస్యల పరిష్కరించాలి

## సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి: ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(నమస్తే ఉదయం)నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ హెచ్ పి ) ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రంగన్న అధ్యక్షతన జరిగిన మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డబ్ల్యూహెచ్ఓ నిబంధనల మేరకు మన రాష్ట్రంలో దాదాపు 2,000 మంది మిడ్ లెవెల్ హెల్త్ వర్కర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది అన్నారు. వాస్తవానికి డబ్ల్యూహెచ్వో నిబంధన ప్రకారం కేవలం బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన వారిని మాత్రమే నియమించాలని, కానీ మన రాష్ట్రంలో ఎంబీబీఎస్ డిగ్రీ చేసిన వైద్యులతో పాటు, ఆయుర్వేదిక్, హోమియో, యునాని డిగ్రీ చేసిన వారిని కూడా నియమించారన్నారు. వారిని నియమించటానికి ఏఐటీయూసీ వ్యతిరేకం కాదని కాకపోతే వారికి 52 వేల నుండి 40,000 వరకు జీతాలు చెల్లిస్తే బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ చేసిన వారికి కేవలం 29 వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. నోటిఫికేషన్ వివరాల ప్రకారం పర్ఫామెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్ ( పిబిఐ) 15వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న తెలంగాణ రాష్ట్రంలో చెల్లించడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందేనన్నారు,రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ తో పాటు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కూడా వీళ్లకు వర్తింపజేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లాలో వీరికి పనిభారం తీవ్రంగా ఉందని పేర్కొన్నారు వీరి సమస్యలపై త్వరలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ను కలిసి విన్నవించుకున్నట్లు అలాగే జిల్లా కలెక్టర్ ను కూడా కలసి విన్నవిస్తమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు . అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నందకుమార్, బి రేణుక, ఉపాధ్యక్షులుగా హైమావతి , సుజాత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివతేజ, సహాయ కార్యదర్శులు గా వెంకటేశ్వరీ, శ్వేతా, కోశాధికారి గా ఎం. శిరీష, కార్యవర్గ సభ్యులు గా మరో 11మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటేష్, నరసింగ్ రావు, ఐ హెచ్ పి ఎస్ వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంబాగ్, హిమాయత్ సాగర్‌లలో విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

బండ్లగూడ/నార్సింగి, జూలై 25 (నమస్తే ఈ) హిమాయత్ సాగర్, ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. కొత్త సర్వీస్ విడుదల, దిగువ ఫీడర్‌లపై చెట్ల కొమ్మల తొలగించటం శనివారం) ఈ ఫీడర్‌లలో విద్యుత్ సరఫరా నిలుపు వేయడం జరుగుతుందన్నారు.లాంకో విద్యుత్ ఫీడర్ ఉదయం 10:00 నుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెం.3 నుండి 13 వరకు, నార్సింగి ఫీడర్ ఉదయం 10:30 నుండి 11:00 వరకు సాయిగౌతమి కాలనీ, సాయి చంద్ర కాలనీ, గ్రీన్ స్పేస్ ప్రైమ్ మరియు గ్రీన్ స్పేస్ సిగ్నేచర్., వివేకానంద ఫీడర్ ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు,రోడ్ నెం:23, డెడ్ ఎండ్, జనచైతన్య ఫీడర్ ఉదయం 11:00 నుండి 11:30వరకు,హనుమాన్ నగర్, నాగేశ్వరరావు వెంచర్, ఎంపోలీస్ కాలనీ, తిరుపతమ్మ ట్రాన్స్‌ఫార్మర్, శ్రీ హోమ్స్, లక్ష్మీ నగర్ ఫీడర్ ఉదయం 11:00 నుండి 11:30 వరకు ,లక్ష్మీనగర్, సాతమ్మ తోట, మర్రిచెట్టు సర్కిల్. పీజీ కళాశాల ఫీడర్ ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు అల్కాపూర్ రోడ్డు:1,2 సెక్టార్-2లూ,దీ,జ,ఆదిత్య ఫోర్ట్ విల్స్,శివలయం, తిరుమల కొండలు, డోల్లర్ కొండలు, కిర్రా ఎన్క్లేవ్, పుప్పాలగూడ ఫీడర్ మధ్యాహ్నం 12:00 నుండి 12:30 వరకు ,పుప్పాలగూడ గ్రామం, మారుతి నగర్, దుర్గా నగర్, రవీంద్ర కాలనీ, గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్‌మెంట్ , ఎల్ఐసి కాలనీ,మిలిటరీ బి1 ఫీడర్ మధ్యాహ్నం 12:30 నుండి 01:00 వరకు అల్కాపూర్ రోడ్ నెం:29 లైన్ నెం:9లూ , ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీ,న్యూ అల్కాపూర్ ఫీడర్ మధ్యాహ్నం 03:00 నుండి 03:30 వరకు అల్కాపూర్ రోడ్ నెం:13 నుండి 22 రోడ్డు నెం:25, ఆర్ ఆర్ విలేజ్ పాయింట్ల, నెమలి నగర్ విద్యుత్ ఫీడర్ మధ్యాహ్నం 03:30 నుండి 04:00 వరకు ,అల్కాపూర్ రోడ్డు: 1,2 సెక్టార్-2లూ, దీ, జ, ఆదిత్య కోట గ్రామాలు, శివాలయం, తిరుమల కొండలు, డోల్లర్ కొండలు, కిర్రా ఎన్క్లేవ్., లాలమ్మ గార్డెన్ ఫీడర్ విద్యుత్తు మధ్యాహ్నం 03:30 నుండి సాయంత్రం 04:00 వరకు సెక్రటేరియట్ కాలనీ, లాలమ్మ గార్డెన్, బతుకమ్మ పార్క్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు. నిర్వహణ కోసం 33/11 కెవి గంధంగూడ సబ్-స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్, ఇండస్ వ్యాలీ, బైరాగిగూడ, శివ సాయి నగర, సుబ్రమణ్య కాలనీ, విద్యా నగర్ కాలనీలు, ఐరామం, శివపురి, విష్ణుపురి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలుపు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ బస్సులు నడపాలని విద్యార్థుల నిరసన

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25(నమస్తే ఉదయం) అదనంగా ఆర్టిసి బస్సులు నడుపాలని డిమాండ్ చేస్తూ ఉప్పేర్ హై స్కూల్ విద్యార్థులు ఆర్టిసి బస్సును అడ్డుకున్నారు. శుక్రవారం ధరూర్ మండలం ఉప్పేర్ గ్రామంలో వర్షాని సైతం లెక్క చేయకుండా నెట్టెంపాడు, నాగర్ దొడ్డి, ద్యాగదొడ్డి, మాల్ దొడ్డి తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉప్పేర్ నెట్టెంపాడు ఆర్టిసి బస్సును అడ్డగించారు. ఏడు గ్రామాలకు ఒకటే ఆర్టిసి బస్సు రావడం వల్ల విద్యార్థుల ప్రయాణాలకు ఇబ్బందిగా మారి స్కూల్ కు వెళ్లలేక పోతున్నారని వాపోయారు. ఆర్టిసి బస్సులు సమయపాలన పాటించకపోవడంతో ఉదయం సాయంత్రం వేళలో స్కూల్ విద్యార్థులు స్కూల్ కు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని అదనంగా మరో బస్సును నడపాలని ఆర్టిసి అధికారులకు విన్నపించిన ఎలాంటి స్పందన లేదన్ని ఆరోపించారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, ఆర్టిసి అధికారులు స్పందించి స్కూల్ వేళలో మరొ బస్సును అదనంగా నడపాలని కోరారు.




# వైద్య సేవలో ఎంసిఎచ్ తీరు బాగుంది

## శానిటేషన్ సూపర్
## సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
## క్యాంపులను నిర్వహించాలి
## వైద్యులు అందుబాటులో ఉండాలి
## సరిపడా మందుల నిల్వలు ఉండాలి: రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు

జనగామ, జులై 25(నమస్తే ఉదయం):సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు.రాష్ట్రం లో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా..శుక్రవారం ప్రత్యేక అధికారి చంపక్ హిల్స్ లోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ల తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎంసిఎచ్ లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ముందుగా ఒపీ, చిన్న పిల్లల వార్డ్ లను పరిశీలించి.. ఎంత మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ ఏ సమస్య లతో ఇక్కడికి వచ్చారు అని డాక్టర్లను అలాగే ఏ సమస్య తో ఇక్కడికి వచ్చారు,ఎక్కడి నుండి వచ్చారు,ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారు, టైమ్ కి మందులు ఇస్తున్నారా,డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా అని పెషేంట్ లను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెషేంట్ తల్లిదండ్రులు మాట్లాడుతూ... జ్వరం రావడం తో తమ పిల్లలను ఇక్కడకు తీసుకొచ్చమని.. అడ్మిట్ అయిన నాటి నుండి నేటి వరకు మంచి వైద్యం అందడం తో తమ పిల్లలు బాగా కవర్ అయ్యారాని.. టైం కి ముందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్ కి వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేసారు.అనంతరం ఎంసిఎచ్ కి సంబందించిన వివిధ విభాగల వైద్యులతో, సిబ్బంది తో ప్రత్యేక అధికారి, కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు.నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చుని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు .వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు .ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని.. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు.వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. ఏమైనా. ఇబ్బందులు ఎదురైతే వెంటనే మా. దృష్టి కి తీసుకరావాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని... దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు .సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు బాగా పని చేస్తున్నారన్నారు.తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు .స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు... గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు,గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ... గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు.టీబి ముక్త భారత్ అభియాన్ క్రింద ప్రతీ ఇంటికి వెళ్లి స్క్రినింగ్ చేస్తున్నారని..ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. 3469 ఎక్సరేలు, తెమడ పరీక్షలు 498, సి వై -టి బి పరీక్షలు 677 మందికి చేయడం జరిగిందన్నారు అలాగ పక్కాగా... పక్కాగా ఫీవర్ సర్వే కూడా జరిగిందన్నారు .ఈ కార్యక్రమం లో డిఎంఎచ్ఓ డాక్టర్ కె మల్లిఖార్జున రావు, ప్రిన్సిపల్ జీఎంసీ డాక్టర్ నాగమణి మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ రాజలింగం ప్రోగ్రాము ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



ఎంసిఎచ్‌ని పరిశీలించిన సీజనల్ వ్యాధుల మానిటరింగ్ స్పెషల్ అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు,

# తుది దశకి చేరుకున్న బతుకమ్మకుంట అభివృద్ధి పనులు

**నిత్యం కలెక్టర్ రివ్యూ,పర్యవేక్షణలు**
**పంచతంత్ర థీమ్‌తో పార్క్**
**జనగామ పట్టణంకి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ, జూలై 25 (నమస్తే ఉదయం): జనగామ పట్టణం కి స్పెషల్ అట్రాక్షన్ గా ఉండే బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . శుక్రవారం , పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తుది దశ కి చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని... ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులనుసివిల్ వర్క్స్ వారం లోగ పూర్తి చేసి ,15 రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న అట వస్తువుల పరికరాల నాణ్యత ను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు,వాకింగ్ ఏరియా , లైటింగ్, రైలింగ్,ఫెన్సింగ్,ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి.. పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డి ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఓబీసీ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ఆమోదించాలి

**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్**

**న్యూఢిల్లీ లోని భాగిదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్‌పల్లి, జూలై 25 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ భాగిదారీ న్యాయ సమ్మేళనం- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలతో, నాయకులతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య, ఆర్థికంగా ఓబీసీ ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని పేర్కొన్నారు.దీనికోసం రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.



## ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలను పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

కూకట్‌పల్లి, జూలై 25 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాసులు వేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న పలు ప్రాంతాలను శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కెపిహెచ్బి, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని, ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎస్సీ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



రంగారెడ్డి, జులై25(నమస్తే ఉదయం)రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నం దున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇంకా 48 గంటలు వర్షాలు ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపినట్లు ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎక్కడైనా వరదలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయ,సహకారాలు అందించడానికి కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో,బాధితులు సహాయం కోసం ఈ టోల్ ఫ్రీ నంబర్ 040-23237416 కు కాల్ చేయవచ్చని,వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని కలెక్టర్ ప్రకటనలో వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని ఆయన అన్నారు.



గొర్రెలు, మేకల పెంపకం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

## గొర్రెలు, మేకల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు: డాక్టర్ మాధురి

బుద్వేల్, జూలై25(నమస్తే ఉదయం):గొర్రెలు, మేకల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపడితే మంచి లాభాలు సాదించవచ్చని రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి అన్నారు. రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల లైవ్ స్టాక్ ఫామ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకం పై శుక్రవారం ఒక రోజు శిక్షణ ను చేపట్టారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి 75 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మీజీ డీన్ డాక్టర్ రఘునందన్, డాక్టర్ సత్యనారాయణ లు గొర్రెలు, మేకల పెంపకం లో తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. బ్రీడింగ్, న్యూట్రిషన్, ఆరోగ్య పరిరక్షణ, పశుగ్రాసాల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అమరేశ్వరీ, డాక్టర్ పద్మజ. డాక్టర్ నలినీకుమారి, డాక్టర్ వెంకటయ్య గౌడ్, డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ రామ క్రిష్ణ వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్ లు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని తాల్కటోర స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల సమావేశంలో పాల్గొన్న సరిత



ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై పోరాడి బీసీ రిజర్వేషన్ బిల్లు సాధిస్తారు: గద్వాల జడ్పీ మాజీ చైర్మన్ సరిత

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 25 ( నమస్తే ఉదయం) దేశ వ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు ఏకం చేయడంలో అవగాహన కల్పించడంలో బీసీ నేతల పాత్ర పై సమావేశం కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , బీసీ మంత్రులతో పాటు లిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై ప్రసంగించారు,ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ... అణగారిన వర్గాల సామాజిక , విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత ,బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమం పై దిశా నిర్దేశం చేయటానికి రాహుల్ గాంధీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం బిసి బిల్లును ఆమోదం పొందడం జరుగుతుందన్నారు..రాబోయే కాలానికి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేయడం కోసం బడుగు బలహీన వర్గాల బిడ్డలు అండగా పిలుస్తారని సరిత అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు ,కార్పొరేషన్ చైర్మన్లు ,మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు ,కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు , డిసిసి అధ్యక్షులు,పార్టీ బీసీ అనుబంధ సంఘాల నేతలు , యూత్ కాంగ్రెస్, చీూఖ×, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, బీసీ మేధావులు , బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ కుల సంఘాలు నేతలు తదితరులు ఉన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్**

కొత్తకోట, జూలై 25(నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమిష్టిగా కలిసి పనిచేసే ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశం మేరకు కొత్తకోట మండలం సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయిలో నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు.గ్రామాలలో కార్యకర్తలు అందరిని కలుపుతూ వారికి ఉన్న ఇబ్బందులను వారికి ఉన్న కష్టాలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తూ సమన్వయ కమిటీ ముందుకు సాగుతుందన్నారు. స్థానిక సంస్థ ఎలక్షన్లలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటిసి రిజర్వేషన్ల ప్రకారం అందరిని కలుపుకొని పోయి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ఎమ్మెల్యే జిఎంఆర్ అభివృద్ధి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సమన్వయ కమిటీ సభ్యులు సూచించారు.ఈ సమావేశంలో సిడిసి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మిరాశి పల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మూలముల వెంకటేశ్వర్ రెడ్డి, శివ రాములు , మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదు

**జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్‌పల్లి, జూలై 25 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్ట రాజ్యాంగా వేలంపాట వేస్తామంటే ఊరుకునే ప్రసక్తేలేదని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పేద ప్రజల సౌలభ్యం తో దేవాలయాలకు, పాఠశాల కొరకు, ఆట స్థలాల కొరకు, 10 స్థలాన్ని కేటాయిస్తూ అనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూస్, ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి లో వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు ఇన్స్టాల్మెంట్ లో అలాట్మెంట్ చేశారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం అని అన్నారు. హౌసింగ్‌బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతో ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరుపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ డెవలప్మెంట్ కొరకు వాడాలని, ఏరియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని, కైతలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ, పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారులు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, వేమూల మహేష్, కలిగినీడి ప్రసాద్, అంజి, సుంకర సాయి, బందిరెడ్డి క్రాంతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## గానుగుపహాడ్, చిటకోడూరు వంతెనల పనులను యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టాలి

**మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు**

జనగామ, జులై 25(నమస్తే ఉదయం): జిల్లా లోని జనగామ మండల పరిధిలోని గానుగపహాడ్, చిటకోడూరు గ్రామలలో అసంపూర్ణంగా నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి లను యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలనే డిమాండ్ తో జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు గానుగుపహాడ్ చిటకుదూర్ వంతెన నిర్మాణ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళింగ రాజు మాట్లాడుతూ జులై 28 న జనగామ కలెక్టర్ కార్యాలయం దగ్గర గానుగుపహాడ్, చిటకుదూర్ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో చేసే రిలే నిరాహారదీక్షల ను విజయవంతం చేయాలి అని అన్నారు. గతం లో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయి ప్రమాదకరంగా మారిన గానుగుపహాడ్ వంతెన పనులు సగం లో ఆగిపోయినాయి, చిటకోడూరు వంతెన పనులు ప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బ్రిడ్జిల నిర్మాణ సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్,తొట్టె కృష్ణ,గొంగళ్ళ కుమార్,సతీష్,పులి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కగా లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, జులై 25 (నమస్తే ఉదయం): లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను ఈనెల 27న జరగనున్న సందర్భంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు పరీక్ష నిర్వహణ పైన శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న స్థానిక ఏబీవీ కాలేజ్ లో జరిగే లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష ను ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్ష కి మొత్తం 173 మంది హాజరవ్వనున్నారని,ఇన్విజిలెటర్ లు 8 మంది ఉంటారన్నారు ఈ పరీక్ష కి ఏడి,ల్యాండ్, సర్వే కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్ గా డిఎస్డిఓ, చీఫ్ అబ్జర్వర్ గా బీసీ వెల్ఫేర్ అధికారి వ్యవహరించనున్నారు ఈ సమావేశం లో పోలీస్, రెవేన్యూ, విద్యుత్, వైద్య శాఖకి చెందిన అధికారులు పాల్గొన్నారు

## నేడు అలయ్ బలయ్

**అతిథిలుకు మాధవరం కాంతారావు ఆహ్వానం**



కూకట్‌పల్లి, జూలై 25 (నమస్తే ఉదయం) వర్గీకరణకు కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు, మనందరి ప్రియతమ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన, చేస్తున్న సేవలు గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ అవార్డు అందించిన శుభ సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు ఓల్డ్ బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానం (అలయ్-బలయ్) కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు, అనంతరం కమిటీ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇక ఈ అలయ్ భలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నారని అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే కార్యక్రమాలు అలయ్ బలయ్ లో ఉంటాయనీ, కులం, మతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మిత్ర మండలి విజ్ఞప్తి చేసింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733